

# సూర్య


నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి





బ్లాక్ మార్కెట్లో సిలిండర్ ధర రూ.2వేలు

ఎక్కువ మాట్లాడితే గ్యాస్ నో స్టాక్..

పట్టించుకోని అధికార యంత్రాంగం

## చంద్రగిరిలో
# గ్యాస్ కష్టాలు

ధరలు పెంచుతున్న హోటల్స్, టీ దుకాణాలు



వినియోగదారులను దోచుకుంటున్న ఏజెన్సీలు, డెలివరీ బాయ్స్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

గృహ వినియోగదారులకు వంటగ్యాస్ సిలిండర్లు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అలా జరగడం లేదు. చంద్రగిరిలో గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్యాస్ ఏజెన్సీలు, డెలివరీ బాయ్స్ వినియోగదారులను దోచుకుంటున్నారు. 900 రూపాయలకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ 2000 రూపాయలు తీసుకుంటున్నారు అంటే ఏ విధంగా దోచుకుంటున్నారో మీకే అర్థమవుతుంది. ఇకపోతే హోటల్స్ టీ దుకాణాలు రేట్లు అమాంతంగా పెంచుతున్నాయి. ఇంత జరుగుతున్న అధికార యంత్రాంగం గ్యాస్ సరఫరా పై ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడటం లేదు. వివరాలు ఇలా ఉన్నాయి.

### సిలిండర్ కోసం ఇబ్బందులు పడుతున్న వినియోగం..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వగ్రామం, స్పందనమైన చంద్రగిరిలో ప్రజలకు గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. గ్యాస్ 45 రోజుల తర్వాతనే బుక్ చేయాలని నిబంధన రావడంతో ప్రజలకు గ్యాస్ కష్టాలు ఏర్పడ్డాయి. గ్యాస్ లేకపోవడంతో ప్రజలు గ్యాస్ కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇంట్లో సిలిండర్ లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతూ ఏజెన్సీలు, గ్యాస్ డెలివరీ బాయ్స్ వద్దకు పరుగులు తీస్తున్నారు.





## ఆధునిక సాంకేతికతపై రైతులకు అవగాహన ఉండాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

8లో..




## నేడు 'దివ్యాంగశక్తి' పథకానికి శ్రీకారం

- రాష్ట్రమంతటా దివ్యాంగులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చు
- 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తింపు
- 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' వర్తింపు
- వెంట వచ్చే సహాయకులకు ఛార్జీల్లో 50 శాతం రాయితీ
- జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో దివ్యాంగ శక్తి ప్రారంభోత్సవం చేయాలి..
- జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు

8లో..







శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

2లో..



జిల్లా అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

## జిల్లాలో తగినంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి

ఎల్పీజీ సరఫరాపై సమస్యలు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్‌రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 0877-2236007 కు సమాచారం ఇవ్వాలి..

సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలు, రూమర్లను నమ్మవద్దు.. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

వివరాలు 2లో

# చంద్రగిరిలో గ్యాస్ కష్టాలు




**వినియోగదారుల అవసరం..**

గ్యాస్ సిలిండర్లా కొరత ఏర్పడడంతో గ్యాస్ ఏజెన్సీలకు డెలివరీ బాయ్స్ కు వరంగా మారింది. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో విచ్చలవిడిగా విక్రయిస్తున్నాను. సిలిండర్ ప్రభుత్వం ధర 900 ఉన్నప్పటికీ, ఏకంగా బ్లాక్ మార్కెట్లో 2000 రూపాయలకు విక్రయిస్తున్నారు. వినియోగ దారులు అవసరాన్ని బట్టి గ్యాస్ సిలిండర్ 2000 పైగా కూడా డెలివరీ బాయ్స్ అమ్ముతున్నారు.

**ఇష్టం వస్తే తీసుకోండి...**

గ్యాస్ ధర ఇంతే... 2000 రూపాయలు తక్కువ లేదు. మీకు ఇష్టం వస్తే తీసుకోండి. లేకుంటే గ్యాస్ బుక్ చేయండి 45 రోజుల తర్వాత గ్యాస్ను మీకు సరపరా చేస్తాం.... అంటూ గ్యాస్ బాయ్స్ వినియోగదారుల వద్ద ఖరాఖండి గారు చెప్తున్నారు. దీంతో గ్యాస్ సిలిండర్ ఖాళీ అయిపోయిన వినియోగదారులు వారి ఎంత చెపితే అంత ఇచ్చి సిలిండర్లను తీసుకుంటున్నారు. విచ్చల విడిగా గ్యాస్ గ్యాస్ ను బ్లాక్ మాస్టర్ విక్రయిస్తున్న అధికారులు మాత్రం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు.

**ముఖ్యమంత్రి మాటలు పట్టించుకోని గ్యాస్ ఏజెన్సీలు..**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహ గృహ అవసరాలకు నిరంతరం గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలని ఆదేశాలు చూసిన ప్పటికీ, ముఖ్యమంత్రి సొంత మండలంలో మాత్రం ముఖ్యమంత్రి మాటలను గ్యాస్ ఏజెన్సీలు పట్టించుకోవడం లేదు. ఇది అదునుగా భావించి వారి జోబులు నింపుకునే విధంగా ముందుకు పోతున్నారు. వారిని ప్రశ్నించే వారి కరువయ్యారు. ప్రశ్నిస్తే మనకు గ్యాస్ రాదని వినియోగ దారులు వాపోతున్నారు. వారి చెప్పినంత చెల్లించి గ్యాస్ సిలిండర్ల ను తీసుకుంటున్నారు.

**ధరలు పెంచుతున్న హోటల్స్...**

**టీ దుకాణాల యాజమాన్యం**

గ్యాస్ సమస్య రావడంతో, సక్రంగా గ్యాస్ అందకపోవడంతో అధిక ధరలు చెల్లించి సిలిండర్లను కొనుగోలు చేస్తున్న హోటల్స్, టీ దుకాణాల యాజమాన్లు ఇదే అదునుగా భావించి ధరలు పెంచుతున్నారు. సామాన్యంగా టీ దుకాణాల్లో చంద్రగిరి పట్టణంలో టీ ధర పది రూపాయలు, 15 రూపాయలు ఉండేది. గ్యాస్ చక్రముగా ఉండకపోవడంతో టీ ఆనందంగా 15, 20 రూపాలుగా పెరిగాయి. అదేవిధంగా ప్లేట్ మిల్స్ 60 రూపాయలకు ఇచ్చేవారు, ప్రస్తుతం 70 రూపాయలు అయింది.

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

గ్యాస్ సరఫరా విషయంలో అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఇష్టారాజ్యంగా గ్యాస్ ఏజెన్సీలు విక్రయిస్తుంటే అధికారులు తనిఖీలు చేపట్టడం లేదు. జిల్లా అధికారులు కూడా దీనిపై పట్టించుకోవడం లేదు. అధికారుల ఆలసత్వంతో గ్యాస్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించాలని చంద్రగిరి ప్రజలు కోరుకుంటున్నారు. అయితే అధికారులు ఎంతవరకు స్పందిస్తారు వేచి చూడాలి మరి.

## జిల్లాలో తగినంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలో ఎల్పీజీ డొమెస్టిక్ గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. జిల్లాలో తగినంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఆయిల్ కంపెనీలు ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్పీసీఎల్ ద్వారా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిరంతరంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలు, రూమర్లను ప్రజలు నమ్మవద్దని అధికారులు కోరారు. వంట గ్యాస్ లేదా వాణిజ్య గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించిన వారిపై నిత్యావసర సరుకుల చట్టం, 1955లోని సెక్షన్ 7(1) ప్రకారం కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమావేశం నిర్వహించి గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆసుపత్రులు ఆలయాలకు గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగించబడుతుందని పేర్కొన్నారు. ఎల్పీజీ సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేదా ఫిర్యాదులు ఉన్నా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ల0877-2236007ల కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అలాగే గ్యాస్ సిలిండర్ బుకింగ్ విషయంలో రూరల్ ప్రాంతాల్లో 45 రోజులు, అర్బన్ ప్రాంతాల్లో సింగిల్ సిలిండర్కు 25 రోజులు, డబుల్ సిలిండర్కు 32 రోజుల గ్యాప్ ఉండే విధంగా నిబంధనలు ఉన్నాయని గుర్తు చేశారు. జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎటువంటి సమస్యలు లేవని, ప్రజలు భయాందోళనలకు గురై అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. సాధారణ రోజుల్లో ఎలా బుక్ చేసుకుంటారో అదే విధంగా బుక్ చేసుకుంటే అందరికీ సమయానికి గ్యాస్ సరఫరా చేయబడుతుందని ఆయన తెలిపారు.

# శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 19వ తేదీన ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు మీడియాతో మాట్లాడుతూ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి నిర్వహించారని చెప్పారు. కాగా ఈ ఆగమ ప్రక్రియలో, నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర "పరిమళ" జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, జేఈవో (విద్యడవైద్యం) డాక్టర్ శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతిలో గరుడ వారధిపై ఇద్దరు యువకుల మృతి



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** బిహార్ కు చెందిన ఉమేష్ కుమార్ (35), తరుణ్ (36) తిరుపతిలోని పవర్ టెక్ ఎలక్ట్రికల్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి ఇద్దరూ యువకులు స్కూటీపై వస్తూ గరుడ వారధిపై బ్లిస్ సర్కిల్ వద్ద డివైడర్ ఢీకొని రోడ్డుపై పడిపోయారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఉమేష్ కుమార్ అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. చికిత్స పొందుతూ తరుణ్ కుమార్ సోమవారం కన్నుమూశాడు. బంధువుల ఫిర్యాదుతో మంగళవారం కేసు నమోదు చేశారు.

## ఆటోను ఢీకొట్టిన లారీ,పలువురికి గాయాలు





**చిల్లకూరు, మేజర్న్యూస్:** చిల్లకూరు పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన ఆగి ఉన్న ఆటోను వెనక నుండి లారీ ఢీకొన్న ప్రమాదంలో పలువురు మహిళలకు గాయాలయ్యాయి. చిల్లకూరు మండల పరిధిలోని కోట క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న రైటర్ సత్రం కాలనీకి చెందిన పొదుపు మహిళలు ఆటోలో చిల్లకూరు మండల కేంద్రంలో ఉన్న పొదుపు కార్యాలయానికి వచ్చి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న 108 ఈ.ఎం.టి కృష్ణ, పైలెట్ పెంచలయ్య సకాలంలో అక్కడకు చేరుకుని గాయపడిన మహిళలకు ప్రాథమిక చికిత్స అందజేసి గూడూరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ మంత్రి కొల్లు రవింద్ర

**తిరుమల, మేజర్న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని ఏపీ మంత్రి కొల్లురవింద్ర దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ మంత్రి కొల్లురవింద్ర కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేదశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఆలయ శుద్ధి కార్యక్రమం రోజు దర్శనం దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఏడాదిలో నాలుగు సార్లు జరిగే ఆలయ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది సందర్భంగా తిరుమలలో ఘన ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలు ఉగాది వేడుకలకు ముస్తాబు అవుతున్నాయి. సనాతన ధర్మాన్ని పాటించాలనే ఆకాంక్ష పెరుగుతోంది. యువత కీలక పాత్ర నిజాయితీగా పనిచేస్తున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషికి అభినందనలు. ఉపాధి, ఉద్యోగాల పెంపుకు ప్రభుత్వ ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. శ్రీవారి ప్రసాదం నాణ్యతపై భక్తుడి సంతృప్తి. గతంతో పోలిస్తే లడ్డూ నాణ్యత చాలా బాగుంది. స్వామివారి ఆశీర్వచనాలు అందరికీ ఉండాలని ప్రార్థించా.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**గూడూరు, మేజర్న్యూస్** గూడూరు రూరల్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రఘు(35) దుర్మణం చెందారు. ఎల్ఐసి కార్యాలయం సమీపంలో రోడ్డు దాటుతున్న వృద్ధుడిని తప్పించబోయి బైక్ అదుపు తప్పి పడిపోయినట్లు పోలీసులు తెలిపారు. అదే సమయంలో వెనుకగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్న బైక్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో బైక్పై ప్రయాణిస్తున్న ఎస్ఆర్ ల్యాబ్లో పనిచేస్తున్న రఘు (35) అక్కడికక్కడే మృతి చెందగా, వెనుక ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన గూడూరు రూరల్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ధాన్యం సేకరణ కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి..ఎడి



**గూడూరు, మేజర్న్యూస్** రైతులకు కనీస మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని వ్యవసాయశాఖ ఎడి గోపీనాయక్ తెలిపారు. మంగళవారం చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, ఏడి గోపీనాయక్ మండల వ్యవసాయ అధికారిని భవాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఎడి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన దాన్యం అమ్మే విషయంలో దళారుల చేతిలో మోసపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా మండలంలోని చిల్లకూరు, ముత్యాలపాడు, చింతవరం క్లష్టర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో నగదు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం సీఈవో రాజనేని రామానాయుడు, యూనిట్ కో కన్వీనర్ దాసరి రాంప్రసాద్ యాదవ్, సంఘ సిబ్బంది రాధాకృష్ణయ్య మల్లేశ్వరయ్య సలీం నవీన్ చంద్ర మరియు రైతులు, పాల్గొన్నారు.

## ఆస్థి పన్ను రాయతీతో సకాలంలో చెల్లించండి

**గూడూరు, మేజర్న్యూస్** పురపాలక సంఘం పరిధిలో ఆస్థి పన్ను బకాయిలను సకాలంలో చెల్లించి రాయతీ పొందాలని కమిసనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆస్థి పన్ను, ఖాళీ స్థలం పన్ను బకాయిలు ఉన్న యజమానులు ఈనెల 31లోగ చెల్లిస్తే 50 శాతం వడ్డీ రాయతీ లభిస్తుందని తెలిపారు. పన్ను బకాయిలు చెల్లించేందుకు సెలవు దినములలో కూడ సిబ్బంది అందుబాటులో ఉంటారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గంగవరంలో ఓ వ్యక్తి వీరంగం...పరుగులు తీసిన ప్రజలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరులో ఓ వ్యక్తి వీరంగం సృష్టించిన సంఘటన గంగవరంలో మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా.... బెంగళూరు నగరానికి చెందిన రత్నదర్( 38) చెన్నై బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న పంట పొలాలు వద్ద కొద్దిసేపు రైతులతో ప్రజలతో వాగ్వాదం చోటుచేసుకుంది. అతని ఒంటిపై నా నూలు పోగు కూడా లేదు. అనంతరం వైయస్ విగ్రహం వద్ద హైవే పెట్రోలింగ్ వాహనం ఆపి ఉన్న అక్కడికి వచ్చిన సైకో మొదట పోలీసు వాహనాన్ని డోరు లాగి లోపల కూర్చోవడం జరిగింది. డ్రైవర్ అతనిని దిగమని ఎంతసేపటికి బ్రతిమాలిన కూడా వినలేదు. కోపోద్రికుతుడైన సైకో పోలీస్ కానిస్టేబుల్ ధనుంజయపై దాడి చేయడం జరిగింది. పోలీస్ కానిస్టేబుల్ కూడా గాయాలు అయ్యాయి. అప్పటికే సైకో గత రెండు రోజులుగా వారి నివాసంలో గొడవల కారణంగా గంజాయి..? లేదా మద్యం పూటుగా సేవించి పోలీసు వాహనాన్ని ఎత్తుకొని



దండపల్లి రోడ్డు మార్గం గుండా పట్టణంలోకి ప్రవేశించినాడు. రోడ్డుపై అటు ఇటు పోలీసు వాహనాన్ని తిప్పుతూ వస్తున్నాడు. పోలీస్ వాహనాన్ని మదనవల్లి వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న కేఏ 51 ఎం.వి7196 గల కారును సైడ్ గుద్దడంతో పూర్తిగా దెబ్బ తిన్నది. మరో అప్పి ఆటో టమోటాలు రోడ్డుతో ఉన్న వాహనాన్ని ఢీకొట్టాడు. రోడ్డుపై టమోటాలు చిందర బందరుగా పడి ఉన్నాయి. ఆటో డ్రైవర్ కు కాలు



విరిగిపోవడం జరిగింది. అనంతరం పోలీసు వాహనానికి ముందరన్న చక్రం విరిగి పడడం జరిగింది. అక్కడ వాహనాన్ని ఆపి పరుగెత్తుకుంటూ ప్రక్కలో ఉన్న చెరువులోకి దూకి ఈత కొడుతూ ఉన్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన పలమనేరు సిఐ మోహన్ రెడ్డి, ఎస్సై లోకేష్ అక్కడికి వెళ్లి అతనిని పట్టుకోవడానికి సాహసించారు. వారి వల్ల కాకపోవడంతో అగ్నిమాపక అధికారులకు సమాచారాన్ని అందించారు. వెంటనే వారు వచ్చి చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది. అతన్ని చెరువులో నుండి తాడుతో కట్టి పైకి లాక్కోవడం జరిగింది. అనంతరం ఆ వ్యక్తిని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గంగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మోదుగులపల్లి పెద్ద చెరువుకు కృష్ణా జలాలను మళ్లించిన కూటమి నాయకులు


**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మోదుగులపల్లి పంచాయతీ మోదుగులపల్లి పెద్ద చెరువుకు కృష్ణా జలాలను టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాలతో చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ సహకారంతో మంగళవారం హంద్రీనీవా కాలవ ద్వారా వస్తున్న కృష్ణా జలాలను టిడిపి మండల నాయకులు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు చెరువుకు నీటిని మలించి గంగా జలానికి హారతులు పట్టారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ చెరువు నిండడం వల్ల దాదాపు 600 ఎకరాలు పంట సాగులోకి వస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రధాని నరేంద్ర మోడీకి మా మండల రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు మండల టీడీపీ నాయకులు మాధవ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జి గంగాధర్, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా పోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, ఏఎంసి డైరెక్టర్ మాసేన్న, టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి జెల్లీ మనోహర్, కో క్లస్టర్ ఇంచార్జి హరి, ఏపీ వై ఎస్ ఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యం, మాజీ పంచాయతీ అధ్యక్షుడు వెంకటరమణ,



వెంకటరమణ, కో యూనిట్ ఇంచార్జ్ నరసింహులు, పంచాయతీ ఉప అధ్యక్షుడు బాలాజీ యాదవ్, బూత్ ఇంచార్జి మధు యాదవ్, పట్టణ జనసేన ఉపాధ్యక్షుడు నందు, కృష్ణ బాబు, మహేంద్ర రాయల్, రైతులు పాల్గొన్నారు.

### రసాయన రహిత వ్యవసాయం ద్వారా ఆదాయ వృద్ధి లక్ష్యం

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండలం, నారగళ్ళు పంచాయతీ, నరగాళ్ళు గ్రామంలో "రైతన్నా...! మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, రైతులతో కలిసి స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని రైతుల సమస్యలు, అభివృద్ధి మార్గాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో రైతులకు మరింత మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యంగా రసాయన రహిత, అధిక పోషక విలువలతో కూడిన ఆహార ఉత్పత్తుల వైపు రైతులను ప్రోత్సహిస్తూ, వారి ఆదాయాన్ని పెంచే దిశగా దీర్ఘకాలిక దృక్పథంతో సమగ్ర సహకారం అందిస్తున్నదని



వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దీపశ్రీ అనీల్, సింగిల్ విండో చైర్మన్ దేవపత్ని ప్రతాప్ నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు దీనదయాల్, విజయ్, శ్రీనాధ్, చిట్టి, వరద, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చందు రెడ్డి, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు సురేష్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దొరబాబు, సింగిల్ విండో డైరెక్టర్ హరి, క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రపురం సురేష్, ఆన్బూ, పృద్వి చౌదరి, కార్తిక్ యాదవ్, వ్యవసాయ శాఖ అధికారులు సంగీత, గ్రామ సచివాలయం వ్యవసాయ శాఖ అధికారులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



### మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ

**కుప్పం,మేజర్ న్యూస్:** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు.రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంగళవారం కుప్పం మండల పరిధిలోని నడుమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది.అనంతరం విద్యార్థినీలతో కలిసి భోజనం చేసి, విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి సమస్యలు మరియు అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థుల ప్రభుత్వమని, విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు.

### కుప్పంలో విద్యాసంస్థల పై కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీలు





**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్ (ఐఏఎస్) ఆకస్మి కంగా విద్యా సంస్థలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1) బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, రామకుప్పం, 2)బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, కడపల్లె, 3) ఎంజెపిఏపిబిసి డబ్ల్యూ ఆర్ పాఠశాల, గణేశ్‌పురం పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి, హాస్టల్ సదుపాయాలు, భోజన నాణ్యత గురించి వివరంగా తెలుసుకున్నారు. ఇంకా మెరుగుపరచాల్సిన అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సమస్యలను గమనించారు. అనంతరం స్వయంగా భోజనం నాణ్యతను పరిశీలించి, ఆహారం పరిశుభ్రత మరియు ప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు అవసరమైన చోట మెరుగులు చేర్చాలని సూచించారు. అలాగే పాఠశాలలలో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, వసతి గదుల పరిస్థితి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం కోసం సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం**

**- పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు**



**గుడుపల్లి, మేజర్ న్యూస్:** గుడిపల్లి మండల పరిధిలోని చిన్నగొల్లపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు.రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పాఠశాలను పరిశీలిస్తూ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు తనిఖీ చేశారు.విద్యార్థినీలతో కలిసి భోజనం చేసి, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం- ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండలం పార్టీ అధ్యక్షులు సుబ్బు, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ తట్లిగానిపల్లి బాబు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.


ఆర్.ఓ.సి.నెం. 210/2020/జి1

**పత్రికా ప్రకటన**

పురపాలక సంఘ కార్యాలయము,
గూడూరు, తేది:17-03-2026.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రకటించిన జి.ఓ.యం.యస్.నెం.10 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ తేది 08.01.2020 ఇచ్చిన అనధికార లేఔట్లు మరియు ప్లాట్స్ ను క్రమబద్ధీకరించుటకు జిఓ ను రివైజ్ చేస్తూ జి.ఓ.యం.ఎస్.నం. 134 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్మెంట్ తేది 26.06.2025ను జారీ చేస్తూ తేది 30.06.2025 వరకు గల అనధికార లేఅవుట్లను క్రమబద్దీకరించుటకు అవకాశం కల్పించబడినది. అందులో భాగంగా ఈ క్రింది తెలిపిన IPLP వివరాలు ప్రకటించబడుతున్నవి.

| క్రమ సంఖ్య | రెవిన్యూ గ్రామము | సర్వే నెం. | విస్తీర్ణం | IPLP No |
|---|---|---|---|---|
| 1. | దూర్జటి నగర్ లోపల (మినిబైపాస్ పక్కన) | 844-2 | 0.68 సెంట్లు | IPLP2020/TUDA/GDR/000053 |
| 2. | సనత్ నగర్ ప్రక్కన ఏరియా | 806-A(p) & 808(p) | 0.50 సెంట్లు | IPLP2020/TUDA/GDR/000054 |
| 3. | సనత్ నగర్ పక్కన ఏరియా | 806-A (P) | 0.35 సెంట్లు | IPLP2020/TUDA/GDR/000055 |

పైన తెలిపిన ఐ.పి.ఎల్.పి లను జి.ఓ.నెం.5, యం.ఏ & యు.డి డిపార్ట్మెంట్, తేది 11-01-2025 ననుసరించి గూడూరు పురపాలక సంఘం పరిధిలోని అనధికార లేఅవుట్స్‌ను ఇన్ ప్రిన్సిపల్ లేఅవుట్స్‌గా తయారు చేసి ఆమోదం తెలిపియున్న లేఅవుట్లను పై తెలిపిన జి.ఓ.ఎం.ఎస్. నం.10. ఎం.ఏ & యూ.డి డిపార్ట్మెంట్, తేది 08-01-2020 మరియు రివైజ్డ్ జి.ఓ.ఎం.నం.134, ఎం.ఏ & యూ.డి. డిపార్ట్మెంట్, తేది 26-06-2025 నందలి రూల్ నం. 8 (ii) ప్రకారం తగు సూచనలు, సలహాలు మరియు అభ్యంతరాలు ఏవైనా ఉన్నచో ఈ దినము నుండి 15 దినముల్లోపు గూడూరు పురపాలక సంఘ కార్యాలయ పనివేళలలో రాతపూర్వకంగా తెలియజేయగలరని కోరడమైనది.

/కమిషనరు/- **గూడూరు పురపాలక సంఘం**

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

– మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ అవసరం : టిటిడి జేఈఓ డాక్టర్ ఎ.శరత్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థలలో వచ్చే ఏడాది నుంచి మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని టీటీడీ జేఈఓ డాక్టర్ ఎ.శరత్ సూచించారు. ఈ మేరకు మంగళవారం ఎస్ వి ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో డీఈఓ వెంకట సునీలు, టిటిడి కళాశాలలు, పాఠశాలల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. జేఈఓ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఈఓ ముద్దాడ రవిచంద్ర ఆదేశాల మేరకు విద్యాసంస్థల్లో పలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జ్ఞానం, నైపుణ్యాలు, విలువలను పెంపొందించి మంచి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కలిసి పని చేయాలని కోరారు.

**మెరుగైన ఫలితాలకు ప్రత్యేక శ్రద్ధ అవసరం..**

విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు పర్యవేక్షణ మార్గదర్శకత్వం ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. విద్యార్థులను వారి ప్రతిభ ఆధారంగా గ్రూపులుగా విభజించి, ప్రతి గ్రూపులో అన్ని రకాల విద్యార్థులు ఉండేలా చూసి, మంచి ప్రతిభ కలిగిన వారు ఇతరులకు సహాయం చేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఉపాధ్యాయులు పాఠాలు మరింత బాగా బోధిస్తే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు. అలాగే ఉపాధి ఆధారిత కోర్సులు, కొత్త విద్యా విధానంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు.



**డిజిటల్ బోధన, క్లాసులు ఉపయోగించాలి..**

వచ్చే విద్యా సంవత్సరం నుండి ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సకాలంలో నవీకరించాలన్నారు. డిజిటల్ బోధన పద్ధతులు, స్మార్ట్ క్లాసులు ఉపయోగించాలని, ముందుగానే లెసన్ ప్లాన్ సిద్ధం చేసి బోధించే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్‌తో పాటు వారి పురోగతిని నిరంతరం నమోదు చేయాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి, విద్యార్థుల సంక్షేమంపై కూడా దృష్టి పెట్టాలన్నారు.

**డోలు విద్యార్థిని అభినందించిన**

చెన్నైలోని సత్యభామ విశ్వవిద్యాలయంలో జరిగిన పోటీలలోఎస్వీ మ్యూజిక్ కాలేజీకి చెందిన కె.ప్రదీప్ జాతీయ స్థాయి డోలు వాయిద్య పోటీల్లో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన ప్రదీప్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎస్పీడబ్ల్యూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమ్మ, ఎస్పీడబ్ల్యూ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ భువనేశ్వరి, ఎస్పీడబ్ల్యూ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతమ్మ, ఎస్వీ మ్యూజిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ ముద్దుల పాల్గొన్నారు.

# అభివృద్ధికి విఘాతం కలిగిస్తున్న వైసిపి అధినేత

– బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి కోసం బయటి దేశాల నుంచి కంపెనీలు పెట్టుబడును తీసుకొస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలకు వైసీపీ అధినేత విఘాతం కలిగిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఐటీ, పరిశ్రమల అభివృద్ధికి భూములు కేటాయించటాన్ని వ్యతిరేకిస్తూ మార్చి 11వ తారీఖున తిరుపతి ఎంపీ గురుమూర్తి హైకోర్టులో పిటిషన్ వేయటం, ఈ పిటీషన్ను హైకోర్టు సైతం తిరస్కరించి ఎంపీకి చివాట్లు పెట్టిందన్నారు. ఏ కంపెనీ కూడా మాకు అన్యాయం జరిగిందని కోర్టులో పిటిషన్ దాఖలు చేయలేదు. రాజకీయ దురుద్దేశంతో ఈ పిటిషన్ ఎందుకేసారని కోర్టు ప్రశ్నించింది అన్నారు. అభివృద్ధికి ఆటంకం కలిగించే జగన్మోహన్ రెడ్డి ఆలోచన విధానంలో ఎస్సీ రాజకీయ నాయకులు బలి కావద్దని గురుమూర్తికి హితవు పలికారు. రాజశేఖర్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తన తండ్రి రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని..ఉమ్మడి గుంటూరు జిల్లా దాచేపల్లిలో సరస్వతి సిమెంట్ ఫ్యాక్టరీతో తక్కువ ధర కి కొన్ని వేల ఎకరాలు రైతులు దగ్గర తీసుకొని అక్కడ ఫ్యాక్టరీ నిర్మించి ఆ ఫ్యాక్టరీ లోనే రైతుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన చరిత్ర జగన్ దన్నారు. నువ్వు దమ్ముంటే సరస్వతి భూముల విషయంలో పిటిషన్ వేయాలని గురుమూర్తికి దర్శనపు శ్రీనివాస్ సవాల్ విసిరారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ జగన్ కుట్రలో భాగంగా ఇరుక్కొని ప్రజల్లో చెడ్డవాడు అయిపోయాడు. అదే దారిలో తిరుపతి ఎంపీ గురుమూర్తిని కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకి అడ్డంగా పెట్టి ప్రజల్లో గురుమూర్తి పై వ్యతిరేకంగా ఉండే విధంగా తన రాజకీయ అవసరాలకి జగన్మోహన్ రెడ్డి దళిత నాయకుల్ని వాడుకుంటున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి చెందాలని రాష్ట్రంలో పరిశ్రమలకు అవకాశం కల్పిస్తూ, యాజమాన్యాలకి ప్రోత్సాహకాలిస్తు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఎంపీగా గత ఏడేళ్లుగా గురుమూర్తి తిరుపతికి చేసింది గుండు సున్నా అని,భూమన కరుణాకర్ రెడ్డికి జగన్మోహన్ రెడ్డికి..అద్దె మైకు లాగా ఎంపీ మరణం శోచనీయమన్నారు.రాబోయే ఎన్నికల్లో తిరుపతి పార్లమెంటుకు పట్టిన దరిద్రం వదిలి పోతుందని, ప్రజలు నిన్ను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి విష్ణు వర్ధన్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, మండల అధ్యక్షుడు శరత్ కుమార్,బీజేవైఎం నాయకులు జయకృష్ణ,వెంకట కృష్ణ పాల్గొన్నారు.




# కేంద్రం దృష్టికి పులికాట్ సరస్సులో అంతరాష్ట్ర మత్స్యకారుల చొరబాటు వ్యవహారం : ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** పులికాట్ సరస్సులో కొనసాగుతున్న అంతరాష్ట్ర మత్స్యకారుల వివాదం గురించి తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి ప్రత్యేక అధికరణ 377 ద్వారా లోక్‌సభలో ప్రస్తావించారు. తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సు సుమారు 24 గ్రామాల ప్రజలకు ప్రధాన జీవనాధారమని, ఆ ప్రాంతంలో సుమారు 70 శాతం మంది ప్రజలు చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. పన్నంగాడు ప్రాంతం జీపీఎస్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ భౌగోళిక పరిధిలోనే ఉన్నాయని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, పొరుగు రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు తరచూ చొరబడుతున్నారని సభ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ చొరబాట్ల వలన మత్స్యకారుల మధ్య తరచూ ఘర్షణలు జరుగుతున్నాయని, పక్క రాష్ట్రానికి చెందిన మత్స్యకారులకు బెదిరింపులు ఎదురవుతున్నాయని, చేపల వేటకు ఆటంకం ఏర్పడటంతో స్థానిక మత్స్యకారుల జీవనాధారం తీవ్రంగా దెబ్బతింటోందని ఎంపీ తెలిపారు. అంతరాష్ట్ర సరిహద్దు వివాదం తోపాటు పెద్ద పడవల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన రిజర్వ్ మత్స్యకార ప్రాంతాల్లో అక్రమంగా ప్రవేశించి చేపల వేట నిర్వహిస్తున్నారని, గతంలో కూడా రూల్ 377 కింద కూడా ప్రస్తావించినప్పటికీ ఇప్పటికీ సమస్య కొనసాగుతోందని ఆయన అన్నారు. పులికాట్ సరస్సు ముఖద్వారం తెరవడానికి సాగరమాల పథకం కింద సూత్రప్రాయ అనుమతి లభించినప్పటికీ ఆ ప్రాజెక్టు ఇంకా పెండింగ్‌లోనే ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతరాష్ట్ర సరిహద్దులను కట్టుదిట్టంగా అమలు చేయడం, గస్తీ చర్యలను బలోపేతం చేయడం, జియోఫెన్సింగ్ వ్యవస్థను అమలు చేయడం, పులికాట్ సరస్సు ముఖద్వారం తెరవడానికి సంబంధించిన ప్రాజెక్టును వేగవంతం చేయడం, రెండు రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పెంచడం ద్వారా స్థానిక మత్స్యకారుల జీవనాధారాన్ని రక్షించే చర్యలు తక్షణం చేపట్టాలని ఎంపీ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



# టీటీడీకి రూ.10 లక్షల విరాళం

**తిరుమల, మేజర్ న్యూస్:** గుంటూరుకు చెందిన శ్రీ వేంకటేశ్వర పౌల్ట్రీస్ సంస్థ అధినేత శ్రీ వేంకటేశ్వర రావు మంగళవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. 10,01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.



# నవోదయ ఫలితాల్లో విశ్వం విజయకేతనం

– విద్యాలయాలకు 39 మంది ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 2026– 27 విద్యాసంవత్సరానికి జాతీయస్థాయిలో ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థులు విజయకేతనం ఎగవేశారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో కే.గీతిక, సి.కార్తీక్ శ్రీహాన్ రెడ్డి, పి.నిశాంత్, సి. హేమతేజ, హెచ్.అనన్య, ఎం.భావదీష్, ఆర్. నికోలస్ ఫ్రాంక్లిన్, కే.సిద్ధార్థ, బి.సాయి అభిరామ్, బి.హనీశ్రీ, ఎస్.ఎం.ఇలియాస్, కే. సాయి కృష్ణ, లిఖిత, జోషికతో పాటు మొత్తం 39 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించినట్లు తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులు మెంటల్ ఎబిలిటీ లో 50/50, మ్యాథ్స్ లో 25/25, ఇంగ్లీష్ లాంగ్వేజ్ లో 25/25 మార్కులు సాధించి విశిష్ట ఫలితాలను నమోదు చేశారన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 8688888802, 9399976999 నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.



# ద్రావిడ సంస్కృతి అనేది అనేక భాషలు, సంప్రదాయాలు, ఆచారాలు కలగలిసిన గొప్ప వారసత్వం

– ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్. సి. మల్లయ్య

**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థి మండలి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రీ–ఉగాది వేడుకలను అత్యంత ఉత్సాహంతో, సాంస్కృతిక వైభవంతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ద్రావిడ ప్రాంతపు సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్. సి. మల్లయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. కిరణ్ కుమార్, డీన్,ఎకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీ బాబుస్వామి పంచాంగ శ్రవణం యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఉగాది పండుగకు సంబంధించిన సంప్రదాయ, సాంస్కృతిక విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ద్రావిడ సంస్కృతి అనేది అనేక భాషలు, సంప్రదాయాలు, ఆచారాలు కలగలిసిన గొప్ప వారసత్వమని పేర్కొన్నారు. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో ఆనందాన్ని పెంపొందించడమే కాకుండా, తమ సంస్కృతిపై గౌరవాన్ని, ఐక్యత భావాన్ని బలపరుస్తాయని తెలిపారు. ఉగాది వంటి పండుగలు కొత్త ఆశలు, ఆనందం, సానుకూల ఆలోచనలకు నాంది పలుకుతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసంతో పాటు సాంస్కృతిక విలువలను కూడా పరిరక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. వేడుకల భాగంగా ద్రావిడ సాంస్కృతిక ర్యాంప్ వాక్ నిర్వహించబడింది. ఇందులో వివిధ ద్రావిడ సమాజాల సంప్రదాయ దుస్తులు, సంస్కృతిని ప్రదర్శించారు. బోధన, బోధనేతర సిబ్బంది కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని వేడుకను మరింత విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపి, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని సృష్టించడంతో పాటు సాంస్కృతిక అవగాహన, ఐక్యతను పెంపొందించింది. ఈ కార్యక్రమాన్ని డిన్ ఎకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం, ప్రజాసంబంధాల అధికారి డా. పిఎస్. గణేష్ మూర్తి పాల్గొన్నారు.





# మ్యుటేషన్, రెవెన్యూ, సివిల్ సప్లైస్, కోర్టు కేసులను త్వరతగతిన పరిష్కరం చూపాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్. ఆర్. గోవిందరావు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** మ్యుటేషన్, రీ సర్వే, రెవెన్యూ, సివిల్ సప్లైస్, కోర్టు కేసులు, క్యాస్ట్ వెరిఫికేషన్, పీపీబి డిస్ట్రిబ్యూషన్ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, డిప్యూటి కలెక్టర్లు గీతాంజలి, అనురాధలతో కలసి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి త్వరతగతిన పరిష్కరం చూపాలని సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మిని కాన్ఫిరెన్స్ హాలు నందు వర్చువల్ గా జిల్లా లోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు సంబంధిత అధికారులతో పీజీఆర్ఎస్, మ్యుటేషన్, ఇతరులు, రిసర్వే, రెవిన్యూ, పీపీబి డిస్ట్రిబ్యూషన్ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ బాధ్యతాయుతంగా అందరూ కలసి సమన్వయముతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లాలో లబ్ధిదారులకు సంబంధించిన మ్యుటేషన్, రీ--సర్వే, రెవెన్యూ, సివిల్ సప్లైస్, కోర్టు కేసులు, క్యాస్ట్ వెరిఫికేషన్, పీపీబి డిస్ట్రిబ్యూషన్ తదితర అంశాలపై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో జిల్లాలోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు పూర్తిస్థాయిలో బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవ్వాలంటే రెవెన్యూ అధికారుల పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే అది ప్రభుత్వంపై ప్రభావం చూపుతుందన్నారు. మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని భూముల మ్యుటేషన్, పట్టాదారు పాస్‌బుక్ సవరణ, రికార్డుల నవీకరణ అంశాల్లో నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపాలన్నారు. అలాగే పెండింగ్ మ్యుటేషన్ దరఖాస్తులను మండల స్థాయిలో ప్రత్యేక సమీక్షల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రీ--సర్వే కారణంగా ఏర్పడుతున్న భూసరిహద్దుల సమస్యలు, రికార్డుల వ్యత్యాసాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. రీ--సర్వే, రెవెన్యూ కేసుల్లో ఫిర్యాదులు రాకుండా ముందస్తుగా పరిశీలన చేసి, రైతులు భూస్వాములకు న్యాయం చేయాలని ఆదేశించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలను సంబంధిత పట్టాదారులకే మాత్రమే అందించాలని, పట్టాదారుల కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గానీ లేదా ఇతర వ్యక్తులకు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పాస్‌పుస్తకాలు ఇవ్వరాదని తెలిపారు. పాస్‌పుస్తకాల పంపిణీ సమయంలోసంబంధిత వ్యక్తి స్వయంగా హాజరుకావడం, గుర్తింపు పత్రాలు పరిశీలించడం,రికార్డుల సరిపోలిక నిర్ధారించుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం, అక్రమాలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సుస్థిరత అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

### -ఎంపీడీఓ పురుషోత్తం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలు సుస్థిరత అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన మండలంలోని ఎంపీటీసీ సభ్యులకు వార్డు మెంబర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవడానికి ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. పేదరిక రహిత, మెరుగైన జీవనోపాధి గల గ్రామం, స్వచ్ఛమైన పచ్చని గ్రామం, స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు గల గ్రామం, సామాజిక సమానత్వం, సామాజిక భద్రత గల గ్రామం, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వక గ్రామం లాంటి కార్యక్రమాలను గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మాధవి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో నిరంజన్ రెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.





## గురుకుల పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**బంగారు పాళ్యం, మేజర్ న్యూస్:** బంగారు పాళ్యం గురుకుల పాఠశాలలో మంగళవారం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆర్టిఐ అధ్యక్షులు జన్నావుల సురేంద్ర ఆధ్వర్యంలో వారి యొక్క ఆర్టిఐ కమిటీ సంస్థ సభ్యులతో గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య సమక్షంలో 110 మంది విద్యార్థులకు బట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర , ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ వారితోపాటు ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆర్టిఐకమిటీ సభ్యులు వెంకటరమణ, జయచంద్ర, రెడ్డప్ప, శంకర్ నాయుడు, ప్రతాప్ కుమార్, శ్రీనివాసులు, హేమచంద్ర, సుందరం, వేణుగోపాల్ నాయుడు, సాంబయ్య, గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు, పాఠశాల సిబ్బంది సంస్థకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## ముగిసిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలో గత నెల 23 నుంచి నిర్వహించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. మంగళవారం జిల్లా వ్యాప్తంగా 84 పరీక్షా కేంద్రాలలో జరిగిన కెమెస్ట్రీ పేపర్-1 పరీక్షకు 24772 మందికిగాను 24335 మంది హాజరయ్యారని, 437 మంది గైర్హాజరయ్యారని ఆర్ఐఓ జి రాజశేఖర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫస్ట్ ఇయర్ ప్రధాన పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయని తెలియజేశారు. అలాగే బుధవారం ఇంటర్ సెకండ్ ఇయర్ కెమెస్ట్రీ పేపర్-2 పరీక్ష జరగనుంది.

## వ్యర్థాలతో ఇంధనంగా మార్చే ఒప్పందం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్టీటీ 1 వ్యాల్యూ ఎమిషన్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఎస్వీయూ వ్యర్థాలను ఇంధనంగా మార్చే పరిశోధన కోసం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు వర్సిటీలో రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, ఆ కంపెనీ ప్రతినిధి తుషార్ సంబంధిత ఒప్పందపు పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో కంపెనీన ఎస్వీయూ క్యాంపస్ లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను స్థాపించనుంది. దీంతో వర్సిటీలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు అధునాత సాంకేతిక పరిజ్ఞానం పొందే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వరదరాజన్, మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారి రవి, ఈకో సేవియర్ క్లబ్ ప్రతినిధి సోము రవి పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

### - ప్రజల్లో భద్రతా అవగాహన పెంపు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో భద్రతపై నమ్మకం పెంపొందించడంతో పాటు నేరాల నివారణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లు, రహదారులు ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ముఖ్య ప్రాంతాలలో పోలీసులు ప్రత్యేకంగా మోహరించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆధునిక కాలంలో జరుగుతున్న సైబర్ మోసాలు, ఆర్థిక మోసాలు మరియు ఇతర నేరాలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా మహిళలు బాలికలు తమ భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులు వివరిస్తూ, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని, శక్తి యాప్ వంటి సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా సాయంత్రం సమయం నుండి ప్రారంభమై కొనసాగుతోంది. ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## ఉపాధి హామీ శ్రామికులకు నీడ, తాగు నీరు, ప్రథమ చికిత్స సదుపాయాలు కల్పించాలి

### - డ్వామా పథక సంచాలకులు- సివి. శ్రీనివాస ప్రసాద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉపాధి హామీ కార్మికులకు వేసవి సందర్భంగా అన్ని రకముల సదుపాయాలు కల్పించినట్లు ఉపాధి హామీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం బుచ్చినాయుడు కండ్రిగ మండలం, పల్లమాల గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనిని పథక సంచాలకులు పరిశీలించి వర్షపు నీటిని వడిసి పట్టి చెరువులను నీటితో నింపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ 10 మంది శ్రామికులు ఒక గ్రూప్ గా ఏర్పడి 3గురు శ్రామికులు గడ్డపార పని, 3 గురు శ్రామికులు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ, 4 గురు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ కాలువ పూడిక తీసి సెక్షన్ చేసి,రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 307 రూపాయలు రోజువారీ వేతనం పొందుతున్నారన్నారు. వేసవి దృష్ట్యా శ్రామికులకు నీడ, తాగు నీరు, ప్రథమ చికిత్స పెట్టె వంటి సదుపాయాలు కలిపించాలని శ్రామికులు కూడా ఉదయం 6 గంటల కల్లా ఉపాధి హామీ పనులు మొదలుపెట్టి 11 గంటల కల్లా కొలతలు ప్రకారం పనులు చేసుకొని వేసవి తాపానికి గురికాకుండా ఉండాలని పథక సంచాలకులు తెలిపారు. మండలం లో ప్రతీ పంచాయతీ లో కనీసము 25 ఫారం ఫాండ్ లూ తవ్వుకొనుటకు రైతులను మోటివేషన్ చేసి ఫారం ఫాండ్ తవ్వుకొనున్నట్లు చూడాలి.పని చేస్తున్న శ్రామికులు నష్టపోకుండా, వారి శ్రమను దోచుకోకుండా ఎన్ఎంఎంఎస్ హాజరులో 100% పారదర్శకత పాటించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ప్రతీ రోజూ గ్రామ స్థాయిలో పని చేస్తున్న శ్రామికుల ఫొటోస్‌ని మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు వెరిఫికేషన్ చేసి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు:** నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ, సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా పథక సంచాలకులు సివి శ్రీనివాస ప్రసాద్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో అధనపు కార్యక్రమాధికారులు డి. చంద్రశేఖర్ రాజు, ఏ.దేవరి, టెక్నికల్ అసిస్టెంట్ మధుసూదన్, మేట్ రవి, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా వ్యక్తిని మహంత్‌గా నియమించాలి

### -భుక్యా శివ నాయక్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తిరుమల వేంకటేశ్వర స్వామి పరమ భక్తుడైన హథీరాం బాబాజీ మఠం విషయంలో చోటుచేసుకున్న తాజా పరిణామాలు బంజారా సమాజానికి చీకటి రోజు వంటివని ఆ మఠం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి భుక్యా శివ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మఠం ఆస్తులను కాపాడటంలో విఫలమయ్యారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అర్జున్ దాస్ మళ్ళీ విధుల్లో చేరడం బంజారా జాతికి అవమానకరమని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్, తుకారాం రాఠోడ్ నాయకత్వంలో మఠ పరిరక్షణ కోసం దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నామని శివ నాయక్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా వరకు ఈ సమస్యను తీసుకెళ్లామని, అయినా నేటి పరిణామం మఠ ఆస్తుల భద్రతపై మళ్ళీ అనుమానాలను రేకెత్తిస్తోందని అన్నారు. 14 కోట్ల మంది బంజారాలు ఈ ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవాలని సంకల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని పలు డిమాండ్లు చేశారు. అర్జున్ దాస్ పునర్నియామకాన్ని తక్షణమే పునర్విమర్శ చేయాలని... మఠ ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించి, పరిపాలనలో పారదర్శకత తీసుకురావాలని... హథీరాం బాబాజీ స్వయంగా బంజారా జాతికి చెందిన వ్యక్తి కాబట్టి, ఆ మఠానికి మహంత్‌గా తప్పనిసరిగా బంజారా సమాజానికి చెందిన వ్యక్తినే నియమించాలన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన సమస్య కాదని, బంజారా జాతి ఆత్మగౌరవ పోరాటమని శివ నాయక్ స్పష్టం చేశారు. మఠ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉన్న బంజారాలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## ఎస్వీపి డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి సెట్విన్ సౌజన్యంతో కెరీర్ డెవలప్మెంట్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు, మంగళ వారం శ్రీకాళహస్తి పట్టణం ఎస్విఎ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం కెరీర్ డెవలప్మెంట్ అనే అంశం పైన కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో జిల్లా సెట్విన్ వారి సౌజన్యంతో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా కె. నరసింహ వర్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణ క్రమబద్ధంగా, ప్రణాళిక బద్ధంగా రూపొందించుకుంటే అదే విజయానికి సోపానమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ తిరుపతి జిల్లా సిఇఓ కె మోహన్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, పాజిటివ్ థింకింగ్, లక్ష్య నిర్దేశం నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలు ఉపన్యసించారు. కార్యక్రమంలో కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డా రమేష్ బాబు నిర్వహించగా, అధ్యాపకులు డావి మునయ్య, రాజేంద్రుడు, డా చంద్రమౌళి, డా.సతీష్, డా. సాయి వెంకటేష్, రామ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోషియల్ వర్క్ డే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యం లో మంగళవారం సోషల్ వర్క్ డేని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థల్లో సోషల్ వర్క్ పాత్ర అనే అంశంపై వర్కషాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘసంక్షేమ కార్యకర్త పద్మశ్రీ డాక్టర్ సునీత కృష్ణన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తన జీవితంలో జరిగిన ఎన్నో అనుభవాలే తాను సమాజ సేవ చేయడానికి మార్గదర్శకంగా నిలిచాయని చెప్పారు. మనిషి ధైర్యంగా ముందుకు ఎలా సాగాలి, జీవితంలో వచ్చిన ఒడిదుడుకులను ఎలా ఎదుర్కొని మనిషిగా ఎదగాలి, సమాజానికి ఎలా ఉపయో గపడాలనే అంశంపై విద్యార్థులకు పలు ఉదాహరణలో వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఈఓ వెంకట సునీల్, ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ, కన్వీనర్ డాక్టర్ భద్రమణి, డాక్టర్ భువనేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఆర్ఎఫ్, నెట్ అభ్యర్థులకు పిహెచ్‌డికి దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో వివిధ సబ్జెక్టుల్లో పీహెచ్డి కోర్సులో చేరేందుకు అర్హులైన యూజీసీ జెఆర్ఎఫ్, నెట్, సీఎస్ఐఆర్-జెర్ఎఫ్, సీఎస్ఆర్ అర్హతలు కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్, ఆర్ట్స్, కామర్స్, మేనేజ్మెంట్, ఇంజనీరింగ్ సబ్జెక్టులలో పరిశోధన చేయాలనుకున్న విద్యార్థులు ఈనెల 30వ తేదీలోపు ఎస్వీయూలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఎస్వీయూ అధికారిక వెబ్ సైట్ పాటు 0877- 2248589 ఫోన్ నంబర్ను సంప్రదించాలని సూచించారు.


## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ



**– గ్రామ స్వరాజ్య సాధనకు మార్గదర్శక కార్యక్రమం**

**గుడిపాల, మేజర్ న్యూస్:** మండలంలో ఎంపీడీఓ కార్యాలయం ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, వార్డు సభ్యులకు స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం పద్ధతిగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడిపాల ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముందుకు సాగు తోందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని, అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సింగిల్ విండో చైర్మన్ దేవపత్ని ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎంపీడీఓ శిరీష శిక్షణ ఉద్దేశ్యం, లక్ష్యాలను వివరించగా, వ్యవసాయ అధికారి వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి సుందరేషన్ గ్రామ స్థాయిలో అమలు చేయాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతు మహా సభలను జయప్రదం చేయండి




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తిలో నిర్వహించనున్న ఏపీ రైతు సంఘం జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో మంగళవారం రైతు సంఘం జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హేమలత హాజరై ప్రసంగించారు. జిల్లాలోని రైతాంగం సమస్యలపై కూటమి ప్రభుత్వం శీతకన్ను వేస్తోందన్నారు. పంటకు గిట్టుబాటు దరలేకుండా పోయిందని వాపోయారు. అన్నదాత సుఖీభవ నిధులు అక్కరకు రాలేదని విమర్శించారు. తూర్పు మండలాల్లో గిట్టుబాటు ధర లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క గింజ కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. మహా సభల వేదికగా రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతులంతా సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, అంగేరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై ఎంపీ గురుమూర్తి ఆగ్రహం

**– దాడి చేసిన వారిని వదిలి బాధితులపైనే కేసులా, పోలీసుల తీరుపై మండిపాటు**

**– మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై కేసు నమోదు, వైసీపీ ప్రజాప్రతినిధులు, మహిళల అరెస్టు దుర్మార్గం**

**– అందరం అండగా ఉంటాం, పార్టీ నుంచి న్యాయ సహాయం అందిస్తాం**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియో జకవర్గాల పరిధిలో సోమవారం పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి ఢిల్లీ నుంచి స్పందించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీలో ఉన్న ఆయన ఈ ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలపై అధికార పార్టీకి చెందిన వ్యక్తులు దాడి చేయగా వారిని వదిలిపెట్టి, దాడిలో గాయపడిన వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలపైనే అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం అన్యా యమ న్నారు. చట్టాన్ని వక్రీకరించి రాజకీయ కక్ష సాధింపులకు ఉపయోగించడం తగదన్నారు. అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు మండలం కలవకూరు గ్రామంలో ఇసుక అక్రమ రవాణా విషయ మై ప్రశ్నిం చిన వైకాపా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై అక్రమ కేసు నమోదు చేయడం, మాజీ డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యు లు, గ్రామానికి చెందిన మరికొంత మంది నాయకులపై అక్రమ కేసు లు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం దుర్మార్గమని ఎంపీ మండిప డ్డారు. పోలీసుల వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల మన్ననలు పొందేందుకు అక్రమ కేసులు బనాయించి వేధించే ఏ అధికారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అన్యాయంగా నమోదు చేసిన అక్రమ కేసులను ఏ మాత్రం ఉపేక్షించబోమని, న్యాయస్థానాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అక్రమ కేసుల్లో అరెస్టు ఆయిన వారికి పార్టీతోపాటు తామందరం అండగా ఉంటామని, పార్టీ న్యాయ విభాగం తరపున న్యాయ సహాయం అందిస్తామని, ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు.

## రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి

**– రైతన్నా -మీకోసం, అన్నదాత సుఖీభవ**

**– ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో రైతల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం రూరల్ మండలం, కొటాలూర్ పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో 'రైతన్నా – మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి,ముఖ్యమంత్రి సందేశ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాంత్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పంట వేసేందుకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఇప్పటికే మూడు విడతలు నగదును రైతులకు అందజేశామన్నారు. రైతుల పక్షపాతి ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు, అవసరాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, కడ అడ్వైజర్ రామచంద్ర, డిస్టిక్ స్పోక్స్ పర్సన్ సాంబశివం, డైరెక్టర్ శరవణ,క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్, కో క్లస్టర్ భూషణ్, నడుమూరు సర్పంచ్ జెకె సంతోష్, యువత అధ్యక్షులు కనకరాజులు, మహిళా అధ్యక్షురాలు పుష్ప, కొట్టలూరు సర్పంచ్ యూనిట్ ఇన్చార్జిలు మరియు కో యూనిట్ ఇన్చార్జ్, యువత అధ్యక్షులు బూత ఇంచార్జ్ ఐ టీడీపీ అధ్యక్షులు కో బూతు ఇంచార్జ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## టాటా సంజీవిని కార్యక్రమంపై ప్రజలకు అవగాహన సదస్సు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన టాటా సంజీవిని డిజిటల్ నెర్వ్ సెంటర్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీకేఎం ఉడా చైర్మన్ డా. సురేష్ బాబు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బాబు నాయుడు, మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మండల మాజీ పార్టీ అధ్యక్షులు హేమాంబర్ రాష్ట్ర వన్య క్షత్రియ డైరెక్టర్ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసినటువంటి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి సొంత నియోజకవర్గంలోని ప్రజలందరికీ కూడా ఉచితంగా అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ టాటా సంజీవిని మెడికల్ క్యాంపును వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఏ విధమైనటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న అందుకు సంబంధించిన నిపుణులైనటువంటి వైద్యులతో వీడియో కాల్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా ప్రజలకు వైద్య సేవలు అందించి వారికి అందించిన సేవలను, ఆరోగ్య సమస్యలను కూడా రికార్డుల ద్వారా డిజిటలైజేషన్ చేసి భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు రామ్మూర్తి, పంచాయతీ అధ్యక్షులు అరుణాచలం, మండల ఉపాధ్యక్షులు మంజునాథ్, మండల ఐటీడీ ఉపాధ్యక్షులు రాజేంద్ర, మాజీ సర్పంచ్ డీకే చంద్రశేఖర్ పలువురు సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులుపై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామెట్రిక్స్, హ్యూమన్ రైట్స్ అండ్ సోషియల్ డెవలప్మెంట్, ఆకాంక్ష స్వ చ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యం లో వర్సిటీలోని సెనేట్ హాల్లో మంగళ వారం వినియోగదారుని హక్కులు, బాధ్యతలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధారాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ వినియోగదారుడు వస్తువులను కొనుగోలు చేసే సమయంలో ఆ వస్తువలు కాలపరిమితిని గమనించి కొనుగోలు చేయాలన్నారు. అన్ని రకాల వస్తువులపై మార్కెట్లో మోసాలు జరుగుతున్నాయని వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వినియోగదారుడు ప్రతి విషయంలో జాగ్రత్తగా తమ హక్కులను బాధ్యతలను తెలుసుకుని నడుచుకోవాలని తెలియజేశారు. వినియోగ దారులు మోసపోతే కన్స్యూమర్ కోర్టును సంప్రదించి న్యాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భాస్కర్ రెడ్డి, జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు రాజారెడ్డి పాల్గొని వినియోగదారుని హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ కు విద్యార్థి ఎంపిక



**రామకుప్పం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోరివిమాకులపల్లి పంచాయతీ గడ్డురు గ్రామానికి చెందిన ప్రణీత్ నేషనల్ మీన్స్ నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు హెచ్ఎం నారాయణ తెలిపారు. విద్యార్థికి 8వ తరగతి నుండి ఇంటర్ రెండవ సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం విద్యార్థి చదువు కోసం బ్యాంకు ఖాతాలో వేస్తారన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థిని విద్యార్థులు మంచి చదువు అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈఓ లు మల్లికార్జున, నారాయణ ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# నేడు 'దివ్యాంగశక్తి' పథకానికి శ్రీకారం



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి దివ్యాంగులకు ఉగాది కానుకగా ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని నేడు ప్రారంభోత్సవం చేయనున్నారని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు దివ్యాంగ శక్తి పథకం పై డి ఆర్ ఓ నరసింహులు, ఆర్ టి సి ఆర్ ఎం జగదీష్, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి వినోద్ పి డి డి ఆర్ డి ఎ శోభన్ బాబు, తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు,ఎంపీడీవో ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి దివ్యాంగులకు ఉగాది కానుకగా ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని నేడు ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. దివ్యాంగ శక్తి' ప్రారంభోత్సవం జరిగే ప్రదేశాలలో వికలాంగులకు ప్రత్యేక వసతి సౌకర్యాలను కల్పించాలని తెలిపారు.

**స్త్రీశక్తి' బస్సులే 'దివ్యాంగ శక్తి'కి వర్తింపు**

ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్లకు, 100 శాతం మూగ, చెవిటి వారికి, అలాగే 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్నవారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది. అయితే 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. 40 శాతం, లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం కింద వర్తించే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. అంటే దివ్యాంగులు ఇకపై సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఒక్క రూపాయి కూడా ఛార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణం చేసే వెసులుబాటు లభించింది. అంతేకాదు, వారితో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది.

**4 నుంచి 21 వర్గాలకు పథకం విస్తరణ**

ఇప్పటివరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది. ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని విస్తరించింది. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది.

**బస్సుల్లో ఉచిత ప్రయాణం**

ఉచిత ప్రయాణానికి అవసరమైన డిజిటల్ పాస్‌లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్లలోని ఏర్పాటుచేసిన కౌంటర్లలో దివ్యాంగులకు సేవలు అందుతాయి. ఈ యాప్స్‌ను సదరం యాప్‌తో అనుసంధానించినందున ఫిజికల్ సర్టిఫికేట్ చూపించాల్సిన అవసరం లేదు. క్యూఆర్ కోడ్‌తో ఉచిత డిజిటల్ పాస్‌లు జారీ చేస్తారు.



## 40 అడుగుల శ్రీ ద్రౌపది అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఆర్కె రోజా

**పుత్తూరు, మేజర్‌న్యూస్** పుత్తూరు పట్టణంలో వెలిసిన శ్రీ ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల స్వామివారి ఆలయంలో 40 అడుగుల శ్రీ ద్రౌపది అమ్మవారిని మాజీ మంత్రి ఆర్కె రోజా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాజీ మంత్రి ఆర్కె రోజాకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆర్కె రోజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొని శ్రీ ద్రౌపది అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## జాబ్‌మేళాలో 150 మంది ఎంపిక

**నగిరి: మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సీడప్ జవహర్ నాలెడ్జ్ సెంటర్ మరియు ఎంప్లాయ్మెంట్ ఎక్సేంజ్ సంయుక్తంగా నగిరి నియోజకవర్గం లోని నగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అ) లో ఈ రోజు అనగా 17-3 -2016 న నిర్వహించిన జాబ్ మేళా కి విశేష స్పందన లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వేణుగోపాల్ గారు తెలియజేశారు చదువు అనంతరం మజిలీ ఉద్యోగం అని ఇది తమ నైపుణ్యాలను నిరూపించుకోవడానికి మంచి అవకాశమని తెలియజేశారు ఉద్యోగంలో జీతం ఎంత అనే దానికంటే జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం గా భావించాలని తెలియజేశారు ఈ జాబ్ మేళాలో జాతీయ సంస్థలు పాల్గొన్నారు ఈ జాబ్ మేళాలో 220 మంది హాజరు కాగా అందులో 150 మంది ఉద్యోగాలను పొందారు ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ఎం గుణశేఖర్ రెడ్డి వైయస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్ రాజు ఐక్యుఏసి కోఆర్డినేటరర్డాక్టర్రామాశీజులుచీజజ లెఫ్టినెంట్ డాక్టర్ భాస్కర్ ఘాలూణజ కోఆర్డినేట్ డాక్టర్ గిరీష్ కుమార్ జీఖజ ఫుల్ టైం మెంటార్ లాల్ భాష మరియు నైపుణ్యాభివృద్ధి జిల్లా ప్లేస్మెంట్ అధికారి చైతన్య మరియు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ రసూల్ కళాశాల ఇతర అధ్యాపక బృందం మరియు APSSDC బృందం అలాగే నిరుద్యోగ యువతి యువకులు పాల్గొన్నారు.

## పరీక్షలు ముగిశాయోచ్.. మేం..ఇంటికెళ్తున్నాం..



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏడాదిగా పుస్తకాలతో కుస్తీ పడ్డాం...పరీక్షలు బాగా రా శాం...ఇక మూడు నెలల పాటు సెలవులు తల్లిదండ్రులు వచ్చారు. ఇంటికి వెళ్లుతు న్నాం...ఎంజాయ్ చేస్తాం.. అంటూ హాస్టల్ విద్యార్థినులు బ్యాగులు సర్దుకుని తల్లిదండ్రుల సహాయంతో తమ సొంత ఊర్లకు వెల్లుతున్నారు. జిల్లా వ్యాప్తంగా గత నెల 23 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు మంగళవారంతో ముగి శాయి. దీంతో సుదూర ప్రాం తాల నుంచి వచ్చి నగరంలోని పలు జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు తమ స్వస్థలాలకు పయనమ య్యారు. ఇందులో భాగంగా పస్ట్ ఇయర్ పరీక్షలు పూరైన నేపథ్యంలో టీటీడీకి చెందిన పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులను తమ తల్లిదండ్రులు ఇళ్లకు తీసుకుని వెళ్ళేందుకు ఉదయం నుంచి



కళాశాల వద్ద వేచి ఉన్నారు. పరీక్ష అనంతరం తమ పిల్లలను తమ వెంట తీసుకుని వెళ్లేందుకు కళాశాల అధికారుల అనుమతి తీసుకున్నారు. అనంతరం కళాశాల గేటు వద్ద సెక్యూరిటీ పాయింట్ వద్ద ఔట్ పాస్ తీసుకుని స్వస్థలాలకు పయణమయ్యారు.

## ఆధునిక సాంకేతికతపై రైతులకు అవగాహన ఉండాలి..

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

**ఐరాల, మేజర్‌న్యూస్** గ్రామీణ ప్రాంతాల లో వ్యవసాయ పంటలు సాగు చేసే రైతులకు వ్యవసాయ పంటలు లాభసాటిగా మార్చు కోవడానికి ఆధునిక సాంకేతికత పై అవగాహన కల్గి ఉండాలని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన "రైతన్నా.. మీకోసం" కార్యక్రమం కోసంలో భగంగా బుధవారం ఐరాల మండలం 45 కొత్తపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈమేరకు ఐరాల మండలం 45 కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయ , అనుబంధ శాఖల సిబ్బంది తో కలిసి రైతుల ఇంటికి వెళ్లి ఖరీఫ్ సీజన్ సాగు విధానాలు, ఆధునిక సాంకేతికత పై రైతులకు అవగాహన కల్పించడం , జరిగింది. అందులో 5 సూత్రాల వ్యూహం అనగా నీటి





భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు అంశాల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం , ఎల్‌నినో నేపథ్యంలో ముందస్తు అంచనా ప్రకారం ప్రాంతాల వారీగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సూచనలు,ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ ఆధికారి మురళి, ఎ డి ఎ ఉమా మహేశ్వరీ, డి ఆర్ సి., నుంచి లక్ష్మీప్రసన్న, ఐరాల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ రెడ్డి ,, ఐరాలమండల తాహాశీల్దార్ లోకేశ్వరీ ,మండల వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ , రైతు సేవా కేంద్రం సిబ్బంది నరేష్, రామ చైతన్య ,శంకర్,అశ్విని, జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది భారతి, యతీంద్ర నాయుడు, రేఖ ,వాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## అంతర్జాతీయ షూటింగ్ బాల్ జట్టుకు నవీన్ ఎంపిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇండియన్ షూటింగ్ బాల్ జట్టుకు వేమనపల్లి, వీర్నమల పంచాయతీ రామకుప్పం మండలంకు చెందిన నవీన్ ఎంపిక య్యాడు. గత సంవత్సరం డిసెం బర్ 25,26 న నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో జరిగిన 5వ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు నవీన్ సారధిగా వ్యవహారించాడు. ఆ పోటీలో బెస్ట్ ప్లేయర్ అవార్డు పొందిన్నాడు. నవీన్ ప్రతిభను గుర్తించి జాతీయ సెలెక్టర్లు అతడిని ఇండియన్ షూటింగ్ బాల్ జట్టుకు ఎంపిక చేశారు. ఇండియా-శ్రీలంక మధ్య ఈనెల 22 నుంచి 24 వరుకు జరిగే షూటింగ్ బాల్ సిరీస్ లో ఇండియన్ టీంలో ప్రాథనిధ్యం వహించనున్నారు. నవీన్ ఎంపిక పై షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ అంబా మహేష్, జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో నోడల్ పిడి శేఖర్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు జబీర్,రాజేష్, స్వాతి, లోకేష్, సరిత, రాజేష్, రాజకుమార్ పాల్గొన్నారు.

## మస్జిద్ ఎ ఉమర్‌లో షబ్బె ఖదర్ ప్రార్థనలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత ప్రాముఖ్యత గల షబ్బె ఖదర్ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ముస్లిం లు భక్తి శ్రద్ధలు, ఐకమత్యంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణం మసీదులో దీపాలు కాంతులతో కళకళలాడగా, భక్తులు రాత్రంతా జాగారం చేసి నమాజులు, జికీర్‌లతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ముఖ్యంగా మస్జీద్ ఎ ఉమర్ ముస్లింలు రాత్రి మొత్తం ప్రార్థనలలో నిమగ్నమై,ఉదయం సహారీ విందుతో ఉపవాసాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు అన్నీ వర్గాలు వారు కలిసి కట్టుగా పాల్గొనడం విశేషంగా చెప్పుకోవచ్చు. పట్టణంలో సుమారు 21 మసీదులను అందంగా అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎటు చూసినా భక్తులు లాయిలాహ ఇల్లల్లా అంటూ ప్రార్థనలు చేస్తూ కనిపించారు. షబ్బె ఖదర్ రాత్రి వెయ్యి నెలల కంటే గొప్పదిగా భావించి భక్తులు ప్రత్యేక ప్రార్థనలు, ఖురాన్ పఠనంతో గడిపారు. మస్జీద్ ఎ ఉమర్ తదితర మసీదుల్లో హాఫీజులు ఖురాన్ పఠనం చేసి భక్తులకు వినిపించారు. ఈ సందర్భంగా ముస్లింలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, సమాజ శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రీకాళహస్తిలో షబ్బె ఖదర్ వేడుకలు వైభవంగా, భక్తి పూర్వకంగా కొనసాగాయి.

## భూములు రీ సర్వేలో లోపాలను సరిదిద్దండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిర్వహిస్తున్న భూముల రీ సర్వేలో జరిగిన లోపాలను సరిదిద్ది రైతులకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి మండలంలో భూముల రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో సాంకేతిక లోపాల కారణంగా ఎల్పిఎం నంబర్లు జాయింట్ ఖాతాలుగా నమోదయ్యాయనీ, సమస్యాత్మక రెవెన్యూ గ్రామాల్లో ఎల్పిఎం నంబర్లను సబ్ డివిజన్లు చేసి రైతులకు రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలు అందజేయాలని కోరారు. మంగళవారం ఆయన శ్రీకాళహస్తి తహశీల్దార్ వినతి పత్రం అందజేశారు. పాసు పుస్తకాలు లేకపోవడం మూలాన రిజిస్ట్రేషన్, తనఖా, రుణ సమస్యలు తలెత్తుతున్నాయని నాగరాజు చెప్పారు. అమ్మ చెరువు రెవెన్యూ గ్రామ ఖాతా 65లో సర్వే నంబర్ 17/6ఏ, 42/5, 49/4, 58/8బి 52/4లలో ఎల్పిఎం నంబర్లు జాయింట్ గా వచ్చాయని ఉదహరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాల్లో ఉచితంగా సర్వేలు నిర్వహించి సబ్ డివిజన్లు చేయాలని కోరారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహం ఎదుట వైసీపీ శాంతియుత నిరసన

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** టీడీపీ రౌడీయిజాన్ని వ్యతిరేకిస్తూ తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నిరసన ప్రదర్శించింది. అత్యంత ప్రతిష్టాత్మక ఆధ్యాత్మిక సంస్థ టీటీడీకి చైర్మన్ బీఆర్ నాయుడు పరాయి మహిళతో రాసలీలల్లో మునిగితేలడానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఇటీవల వెలుగు చూశాయి. దీంతో టీటీడీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి టీటీడీ ప్రతిష్టను కాపాడాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. అయితే సమాజంలో పరువు పోగొట్టుకున్నప్పటికీ, టీటీడీ చైర్మన్‌గా కొనసాగుతుండడం అనైతికమని, ఇప్పటికైనా పునరాలోచించాలని కోరుతూ బీఆర్ నాయుడు బస చేస్తున్న హోటల్ వద్ద శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేయడానికి వెళ్లిన వైసీపీ శ్రేణులపై టీడీపీ గూండాలు భౌతికదాడికి పాల్పడ్డాయి. కనీసం మహిళలన్న గౌరవం కూడా లేకుండా దాడికి పాల్పడ్డాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అలాగే బాధితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్ని బనాయించి , జైళ్లకు పంపడాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కూటమి ప్రభుత్వ అధికార దుర్వినియోగాన్ని, తమపై వేధింపుల్ని వ్యతిరేకిస్తూ వైసీపీ అధిష్టానం రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత నిరసనకు పిలుపు ఇచ్చింది. ఇందులో భాగంగా తిరుపతిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త భూమన అభినయ్ నేతృత్వంలో



శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా భౌతికదాడులకు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. తిరుపతిలో చెడు సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని, భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తీవ్ర హెచ్చరిక చేశారు. ఇందులో మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి చెవిరెడ్డి హర్షిత్ గారు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం సత్యవేడు ఇంచార్జి రాజేష్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవి రెడ్డి తిరుపతి నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## భూమన కరుణాకర్ రెడ్డి నీవు చిల్లర రాజకీయాలు మానుకో

### - తెలుగుదేశం పార్టీ నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ హిందూ దేవాలయం, కలియుగ దైవంగా కోట్లాది మంది ప్రజలు పూజించే శ్రీవేంకటేశ్వర స్వామి వారు కొలువైన తిరుమలలో మరియు తిరుపతి నగరంలో శాంతి భద్రతల సమస్యలు సృష్టించాలని చూస్తున్న టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. గత వైసిపి ప్రభుత్వ పాలనాకాలంలో టిటిడిలో జరిగిన అవకతవకలు, అక్రమాలను వెలికితీసి, వైసిపి అధినేత మార్గదర్శకత్వంలో అటు భూమన, ఇటు వైవి హైందవ ధర్మానికి చేసిన ద్రోహాన్ని ప్రజలందరికీ తెలియజేస్తున్న టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు గారిపై ఇటీవల వ్యక్తిగత దూషణలు చేస్తూ, భౌతిక దాడులకు ప్రయత్నించిన తిరుపతి తింగరోడు భూమన బృందం చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. 2023 ఏప్రిల్ 29న పరకామణి నుంచి విదేశీ కరెన్సీ దొంగతనం చేస్తూ పట్టుబడ్డ రవికుమార్ విషయంలో కేసు రాజీ చేయించి దొంగను విడిచి పెట్టడంలో భూమన కరుణాకర్ రెడ్డిది అత్యంత క్రియాశీలక పాత్ర అని, అలాగే 2025 జనవరి 11న పరకామణి నుంచి బంగారు బిస్కెట్ చోరీ చేస్తూ దొరికిపోయిన పెంచలయ్యను కూడా 2023 వ సంవత్సరంలో భూమన కరుణాకర్ రెడ్డే విధుల్లో చేర్పించాడని, ఏడుకొండల స్వామి వారి సంపదను దోచుకోవాలన్న కుట్రతోనే అంతా ఒక పథకం ప్రకారమే చేశారని ఆరోపించారు.

ప్రశాంతంగా ఉండే తిరుపతి నగరం యొక్క ప్రతిష్ఠను దిగజార్చేలా తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్టును భూమన కుటుంబం తిరుపతిలో అమలు చేస్తూ వైసిపి నేతలు పైశాచిక ఉగ్రవాదుల వలె ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. గతంలో టిటిడి ఛైర్మన్ లుగా పనిచేసిన వైవి సుబ్బారెడ్డి మరియు భూమన కరుణాకర్ రెడ్డి హయాంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడంతో, అటు స్వామి వారికి ఇటు భక్తులకు తాము చేసిన ద్రోహం కారణంగా ఏరోజైనా జైలుకు వెళ్ళడం ఖాయం అని ఆందోళనకు గురైన తిరుమల బందిపోటు తిరుపతి నగరంలో వికృత చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకుడు గంగనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ కళాశాలపై చర్యలు తీసుకోండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట సమీపంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న యశ్వంత్ రెడ్డి అనే విద్యార్థి ఈనెల 11వతేదీ నుంచి కనిపించకపోవడంపై దారుణమని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డినికలసి ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి అదృశ్యమైన ఘటనపై తల్లిదండ్రులు గుండెలవిసేలా రోధిస్తున్నా సంబంధిత కళాశాల యాజమాన్యం ఇప్పటి వరకు స్పందించకపోడం దారుణమని మండిపడ్డారు. ఏడు రోజులుగా విద్యార్థి ఆచూకీ కోసం తిండి, నిద్రలేకుండా తల్లిదండ్రులు, బంధువులు అల్లాడుతున్నా అధికారులు, కళాశాల యాజమాన్యం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం, అధికారులు, పోలీసులు తక్షణం విద్యార్థి ఆచూకీ కోసం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్సీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ఎస్ఎఫ్ఏ జిల్లా ఉపాధ్యక్షులు తేజ, ఎన్ ఎస్యూఐ నాయకుడు బాలాజీ, ఎన్ఎల్ఎస్ఏ జాతీయ అధ్యక్షులు సుందరరాజు, ఏపీఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, ఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు జ్యోతి ప్రకాష్, జీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ ఉత్తరాది, ఓబీసీ రాయలసీమ అధ్యక్షులు, విద్యార్థి నాయకులు వినోద్ కుమార్, మన్సూర్, కుమార్ పాల్గొన్నారు.



# ఏపీలో మార్కెట్ లింకేజీ మోడల్‌లను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటి

**-గత ఐదేళ్లలో ఏపీ ఈడీప సపోర్ట్ చేసిన ఎఫ్‌పిఓల సంఖ్య ఎంత**
**-వ్యవసాయ, ప్రాసెసింగ్ ఫుడ్ ప్రాడక్ట్స్ ఎక్స్పూర్ట్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన ప్రమోషనల్ విధానాలేంటి**
**-రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఎఫ్.పి.ఓ మార్కెట్ లింకేజీలను బలోపేతం చేయడానికి ఎపిఇడిఎ తీసుకున్న చర్యల వివరాలను తెలియజేయండి**
**-లోక్ సభలో భారత ప్రభుత్వాన్ని కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**-స్పందించిన భారత ప్రభుత్వం,లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ**

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్లో మార్కెట్ లింకేజీ మోడల్‌లను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటని, గత ఐదేళ్లలో ఏపీ ఈ డి ఏ సపోర్ట్ చేసిన ఎఫ్ బి ఓ ల సంఖ్య ఎంత, వ్యవసాయ, ప్రాసెసింగ్ ఫుడ్ ప్రాడక్ట్స్ ఎక్స్పూర్ట్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన ప్రమోషనల్ విధానాలేంటి, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఎఫ్.పి.ఓ మార్కెట్ లింకేజీలను బలోపేతం చేయడానికి ఎపిఇడిఎ తీసుకున్న చర్యల వివరాలను తెలియజేయాలని,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు లోక్ సభలో భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తక్షణం స్పందించిన భారత ప్రభుత్వం,లిఖితపూర్వక సమాధానమిచ్చినట్లు ఆయన తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్ డి ఏ సర్కార్ చిత్తశుద్ధితో పని చేస్తోందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ కొనియాడారు.పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..., ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు మార్కెట్ లింకేజీలను బలోపేతం చేయడానికి, ఎపిఇడిఎ తీసుకున్న చర్యల వివరాలు, ఎక్స్‌పోర్ట్ ఫెసిలిటేషన్, బయర్-సెల్లర్ మీట్స్, సామర్థ్య నిర్మాణం , బ్రాండింగ్ సపోర్ట్, అలాగే గత ఐదు సంవత్సరాలలో ఏపీఈడిఎ సపోర్ట్ చేసిన ఎఫ్‌బిఓల సంఖ్య, రాష్ట్రాల వారీగా, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన నిర్దిష్ట వివరాలు.., ఎఫ్‌బిఓ లకు మార్కెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడానికి దేశీయ కొనుగోలుదారులు, అంతర్జాతీయ దిగుమతిదారులు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, లేర్జిస్టిక్స్ ప్రొవైడర్‌లతో ఏపీ ఈడిఎ చేసుకున్న సహకారాలు, అవగాహన ఒప్పందాల వివరాలు, ఏపీఈడిఎ సపోర్ట్ చేసిన ఎఫ్‌బిఓ లు సృష్టించిన ఎక్స్‌పోర్ట్ వాల్యూమ్ కు సంబంధించిన వివరాలను తెలియజేయాలని మంగళవారం లోక్ సభలో భారత ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు తక్షణం స్పందించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంత్రి జితిన్ ప్రసాద,తాను లేవనెత్తిన ప్రశ్నలకు లోక్ సభలో లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుతెలియజేశారు.అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అని పేర్కొన్నారు. వ్యవసాయ , ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహిం చడం, అభివృద్ధి చేయడం ఏపీ ఈడీఏ ప్రధాన లక్ష్యమన్నారు. 2021-22 సంవత్సరంలో, ఏపీ ఈడిఎ 24.77 బిలియన్ డాలర్ల విలువైన వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసిందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.,. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2022-23) ఏపీ ఈ డి ఏ కి నిర్దేశించిన లక్ష్యం 23.56 బిలియన్ డాలర్లు అని తెలిపారు. ఏపీ ఈడిఎ నిర్వహించే కార్యక్ర మాల సంఖ్యలో స్థిరమైన విస్తరణ ఉందనీ.., 2023--24లో 139 కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు. 2024--25లో 599 కార్యక్రమాలకు పెరిగాయనీ.. , 2025--26లో 764 కార్యక్రమాలకు పెరిగాయని.., ఎఫ్ పి ఓ ల ఎక్స్‌పోర్ట్ రెడినెస్ , సామర్థ్యాలను బలోపేతం చేయడానికి మెరుగైన ప్రయత్నాలను ప్రతిబింబిస్తుందన్నారు. ఏపీ ఈ డి ఏ 7 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లకు ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌తో గ్లోబల్ జిఏపి సర్టిఫికేషన్ పొంద డంలో సహాయపడిందనీ, తద్వారా అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్లలో వారి ఉత్పత్తుల మార్కెటబిలిటీని పెంచిందని ఆయన వివరించారు.అదనంగా, ఏపీ ఈడిఎ కొత్త అంతర్జాతీయ మార్కెట్‌లకు, థర్డ్-పార్టీ ఎక్స్‌పోర్టర్‌ల ద్వారా లేదా నేరుగా ఎఫ్‌బిఓల నుండి మొదటి ఎక్స్‌పోర్ట్‌లను సులభతరం చేసిందనీ,. గత రెండు ఆర్థిక సంవత్సరాలకు అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, 7 రాష్ట్రాల్లోని ఎఫ్ పి ఓ ల నుండి 7 దేశాలకు 2024--25లో 9 ఎక్స్‌పోర్ట్ ఫ్లాగ్-ఆఫ్‌లు సులభతరం చేసినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంత్రి జితిన్ ప్రసాద.. ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వివరించినట్లు చెప్పారు. అయితే 7 రాష్ట్రాల ఎఫ్ బిఓల నుండి 4 దేశాలకు 2025--26లో (ఇప్పటి వరకు) 7 ఎక్స్‌పోర్ట్ ఫ్లాగ్-ఆఫ్‌లు సులభతరం చేయబడ్డయన్నారు. ఇంకా, ఏపీ ఈడీఏ ఎఫ్ పి ఓ లకు మార్కెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడానికి సహకార చొరవలను చేపట్టిందనీ, మార్కెట్ డిస్కవరీ కోసం ఎఫ్ పి ఓ ఉత్పత్తి నమూనాలను పంపడం కోసం లులు రిటైల్ గ్రూప్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం, గల్ఫ్ ప్రాంతంలోని హైపర్‌మార్కెట్‌లకు సంప్రదాయ , ఆర్గానిక్ ఉత్పత్తులతో వ్యవహరించే ఎఫ్ పి ఓ ల ఎక్స్‌పోజర్ విజిట్‌లను సులభతరం చేయడం ఈ అవుట్‌లెట్‌లలో రెడీ-టు-ఈట్ , రెడీ-టు-సర్వ్ ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రదర్శించడం, ఏపీ ఈ డి ఏ తన ఎక్స్‌పోర్ట్ ప్లాట్‌ఫారమ్‌లో ఎఫ్ బి ఓ లను ఆన్‌బోర్డ్ చేయడానికి ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ తో కూడా సహకరించిందనీ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, గత నాలుగు సంవత్సరాలలో మొత్తం 37 ఎఫ్ బి ఓ లు ఏపీ ఈ డి ఏ తో ఆన్‌బోర్డ్ చేసినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ వివరించారు. రాష్ట్రంలో ఎఫ్ పి ఓ లకు మార్కెట్ లింకేజీలను పెంచడానికి, ఏపీ ఈ డి ఏ అనేక ప్రమోషనల్ చర్యలను చేపట్టిందన్నారు. ప్రస్తుత మునుపటి సంవత్సరంలో, రాష్ట్రంలోని 25 జిల్లాల్లో రైతులు, ఎఫ్ పి ఓ ల కోసం వ్యవసాయ ఎక్స్‌పోర్ట్‌లు , ఎక్స్‌పోర్ట్ అవకాశాలపై మొత్తం 31 జిల్లా-స్థాయి సామర్థ్య నిర్మాణం , ఎక్స్‌పోర్ట్ సెన్సిటైజేషన్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయన్నారు. అదనంగా, అదే కాలంలో, ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు జిల్లాల్లో ఎఫ్ పి ఓ ల కోసం 04 బయర్-సెల్లర్ మీట్లు కేంద్ర ప్రభుత్వం నిర్వహిందన్నారు.







## కూతేగానిపల్లి గ్రామంలో
# రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

**– పట్టించుకోని అధికారులు**

**శాంతిపురం మేజర్ న్యూస్ :** శాంతిపురం మండలం 30 సోన్నే గానిపల్లి పంచాయతీకి చెందిన కూతేగానిపల్లి గ్రామంలో రోడ్డుపై మురుగునీరు ప్రవహించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కూతేగానిపల్లి గ్రామానికి చెందిన ఒక కుటుంబం వారు ప్రతి రోజు వారి ఇంటి నుండి వెలువడే వ్యర్థ మురుగునీటిని రోడ్డు మీద వదిలి రోడ్డును నాశనం చేసి గ్రామ ప్రజలు రాకపోకలకు ఆటంకం కల్పిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దుర్గంధం తో పాటు ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, రోడ్డుపై చిన్న చిన్న నీటి గుంతలు ఏర్పడి మురుగునీరు చేరి రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు.నిత్యం ఈ దారిలోనే గ్రామస్తులు రాకపోకలు సాగించాల్సి వస్తుందన్నారు.ఈ విషయంగా పంచాయతీ కార్యదర్శి మరియు మండల అభివృద్ధి అధికారి వారి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కలవకూరు వివాదంలో 13 మంది అరెస్ట్

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** శనివారం కలవకూరు ఇసుక రీచ్ వద్ద సిబ్బంది పై జరిగిన దాడి ఘటనలో 13 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని స్థానిక ఎస్సై దారం ఆదిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.వివరాల్లోకి వెళితే మండలంలోని కలవకూరు ఇసుక రీచ్ వద్ద శనివారం సిబ్బంది పై దాడి జరిగిన ఘటనలో వైసీపీ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా తో పలువురు వైసీపీ నాయకులుపై పోలీసులు కేసు నమోదు చేశారు.దీంతో సోమవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తో పాటు పలువురుకి 14 రోజుల పాటు జైలుకి తరలించి రిమాండ్ విధించగా మంగళవారం ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తో పాటు నలుగురిని నాయుడుపేట కోర్టు నందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. మిగతా వారిని కూడ ఇన్వెస్టిగేషన్ లో భాగంగా అందరిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తామని ఎస్సై దారం ఆదిలక్ష్మి తెలిపారు.

# బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం -డి.ఎస్.పి దేగల ప్రభాకర్

**పలమనేరు మేజర్ న్యూస్ :** బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని సబ్ డివిజన్ డీఎస్పీ దేగల ప్రభాకర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఈ పరిణామాలు కారణం అయిన వ్యక్తి పేరు రత్నాధర, వయస్సు (36 )సంవత్సరాలు, తండ్రి పేరు మునిరాజ్, నారసంద్ర గ్రామము, హెస్సారగట్ట, ఎళహంక తాలూకా, బెంగళూరు నార్త్, కర్ణాటక రాష్ట్రం అని, సదరు వ్యక్తి అతిగా మద్యం త్రాగుడుకు బానిస అవడం వలన అతనిని కుటుంబ సభ్యులు ఆదరించేవారు కారని, ఈ మద్య కాలంలో త్రాగిన మత్తు లో తన భార్య ను కూడా విపరీతం గా కొట్టి ఆసుపత్రి పాలు చేసినట్లు సమాచారం. అదే విధంగా నిన్నటి దినం 16.03.2026 రాత్రి కూడా వివిధ రకాల మద్యం త్రాగి, ఆ మైకం లో సైకో లాగ మారి పై సంఘటనకు కారణం అయినాడు. సోమవారం ఉదయం జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి చట్ట ప్రకారం అతని పై కేసు నమోదు చేసి బాదితులకు న్యాయం జరిగేలా చూస్తాము. డి.ఎస్.పి దేగల ప్రభాకర్, తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఎల్‌పిజి సిలిండర్ల కొరత లేదు

**– సిలిండర్ల కొరత ఉందన్న వార్తలు పూర్తిగా అవాస్తవం**
**– జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్**

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఎల్ పి జి సిలిండర్ల కొరత ఉందన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వివరిస్తూ గత మూడు నాలుగు రోజులుగా సోషల్ మీడియా మరియు ఇతర వేదికలలో సిలిండర్ల కొరతపై తప్పుడు సమాచారం ప్రచారం అవుతోందని, ప్రజలు ఆ వార్తలను నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 42 గ్యాస్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయని, వాటిలో ఎటువంటి కొరత లేకుండా తగినంత ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 16 వేల ఎల్ పి జి సిలిండర్లు నిల్వగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. డొమెస్టిక్ గార్హిక వినియోగదారులు సిలిండర్ బుక్ చేసుకున్నట్లయితే ఒకటి నుంచి రెండు రోజులలోపే వారి ఇళ్లకు సిలిండర్లు డెలివరీ అవుతున్నాయి అని చెప్పారు. జిల్లాలో ఎల్ పి జి సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతున్నదని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పరిపాలన నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్యాస్ ఏజెన్సీకి జిల్లా పరిపాలన తరఫున ప్రత్యేక అధికారులను నియమించామని, వారు సరఫరా డిమాండ్ పరిస్థితులను నిరంతరం విశ్లేషిస్తూ పర్యవేక్షిస్తున్నారని వివరించారు.అదేవిధంగా జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు.ప్రజలు ప్యానిక్ బుకింగ్ చేయకుండా, అవసరం ఉన్నప్పుడు మాత్రమే ఎల్ పి జి సిలిండర్లు బుక్ చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

